Regd. No: H/NL 18 | విడిప్రతి 50 పైసలు | శుక్రవారం 31-12-76

Phone: offi: 990, Res: 606
అందమునకు, మన్నికకు
క్రొత్తడిజైనులు కోరుకొనువారికి
కిష్టమస్, నూతన సం॥ శుభాకాంక్షలతో
మఫత్‌లాల్ గ్రూప్
మిల్స్ షో రూమ్
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి.
అనుమతిపొందిన
తొండెపు బ్రదర్సు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 48 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 53

A Home
When you are away
From your house
Homely Meals
Decent Rooms
Best service are our specialities
Don't Miss to stay at
HOTEL
NAVAYUGA
Phone : 76164
1, Bishop Avenue Road
MADRAS - 600004

# ముష్టి మూడువందలకోసం ఇద్దరిని ఘాతకంగా చంపి ముక్కలుచేసిన కిరాతకుడు!

ఇంతటి కిరాతక, కసాయి, పైశాచిక మహాఘోర దురంతాన్ని మనం వినలేదు, వినబోము!

రాపూరు తాలూకా మైకాగని కేంద్రమైన ఊటుకూరులో రోజుకు నాలుగు రూపాయలు సంపాదించే మైకాగని కూలి, తమ తమిళ్ల నే అభిమానంతో నమ్మకంతో రాత్రి తలదాచుకున్న యిద్దరు ఎండు చేపల వ్యాపారులను, ముష్టి రూ 300 ల కోసం, చంపి చిత్రవధచేసి, ముక్కలు ముక్కలుగా కోసి పారవేసిన పాశవిక భయానక కృత్యం యిది!


జుగుప్సను, మానవత్వంమీద రోతను

## రాపూరుతాలూకా ఊటుకూరులో ఘోరోదంతం

కల్గించే ఆ సంఘటన ఇదీ: మీనా శ్రీ సుందరం మైకాగనిలో రోజువారి కూలీగా 7 తేది వరకు పనిచేసి, నిలిచిపోయిన పొన్నేరి సమీపం సింగనాయకపాళెం వాసి తిరువేలు (20) 23 తేది మధ్యాహ్నం పూటుకూరు సమీపం గ్రిద్దలూరుకు పోయి తిరిగివస్తుంటే, యిద్దరు ఎండు చేపల వ్యాపారులు—వారూ తమిళులే—తటస్థపడ్డారట. చేపల గంపలతోటి వారిని తిరువేలు తనతో ఊటుకూరుకి తీసుకవచ్చి, తానూ కూడావుండి చేపలన్నింటిని అమ్మి పెట్టాడట. అమ్మకంవల్ల రూ 300-50లు

—కొరవ 7 వ పేజీలో

సంజయ్‌కి సుస్వాగతాలు




పలురకాల స్తుతులతో, సంకీర్తనలతో
25 తేది సంజయ్ గాంధీకి నివాళ లెత్తింది నాయుడుపేట

నూతన సంవత్సర సందర్భంగా నవ్యతకు, నాణ్యతకు మారుపేరుగా విలసిల్లుచున్న

పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు

వారు సంక్రాంతి పండుగ సందర్భముగా

సేల్సు కమ్ ఎగ్జిబిషన్

ప్రారంభించినారు.

అధునాతన డిజైన్లలో మగువలకు ముచ్చటైన చీరలు కోట, తపడియా, రాజస్థాన్ ప్రింటు చీరలు, గడీ చీరలు, అమెరికన్ జార్జెట్ చీరలు, యువకులను ఉత్తేజపరచు డిజైన్లలో స్పన్ షర్టింగ్సు, బోర్డర్ షర్టింగ్సు (ఇంజనీరింగ్ డిజైన్సు) రేమాండ్స్, విమల్, గ్వాలియర్ మిల్లుల టెరిపూల్, స్ట్రెచ్ మరియు టెరికాటన్ సూటింగ్స్ మరియు పిల్లలకు రెడిమేడ్ దుస్తులు, మాక్సీ సెట్స్, బెల్ బాటమ్స్, లేడీస్ ఫ్యాన్సీ ఆర్నమెంట్స్ అనేకరకములు వచ్చియున్నవి.

విచ్చేయండి! కొనుగోలుచేయండి!!

పూర్ణా డిపార్టుమెంటల్ స్టోర్సు
సుబేదారుపేట (మిద్దెపైన) నెల్లూరు.

సరసమైనధరలలో, అధునాతన డిజైన్లలో వస్త్రములు అందజేయు ఏకైక సంస్థ "పూర్ణా"

జమీన్ రైతు

శ్రీ నల పుష్య శుద్ధ దశమి
31-12-1976 శుక్రవారం

## మూడు సంఘటనలు

పాత సంవత్సరం చివరివారంలో జరిగిన మూడు సంఘటనలు కొత్త సంవత్సరం స్వాగత వ్యాఖ్యాలకు సంకేతమైతే, 1977 ను సంతోషంగా స్వాగతం చెప్పవచ్చు!

మరో ఒరిస్సా వ్యవహారం కాగలదనుకున్న పశ్చిమబెంగాల్ సమస్య సామరస్యంగా పరిష్కారమైపోయింది. నందిని సత్పథి నిష్క్రమణతో రాష్ట్రపతిపాలన విధించబడిన ఒరిస్సాలో ప్రశాంతంగా ఏకగ్రీవంగా నాయకుని ఎన్నికజరిగి, కొత్త మంత్రివర్గం అధికార స్వీకారం చేసింది. రాజకీయంగా కల్లోలానికి గురియై రాష్ట్రపతిపాలనక్రింద వుండిన గుజరాత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ వారంలో జరిగిన మూడు సంఘటనలు దేశంలో రాజకీయ శాంతి సుస్థిరతలను వాంఛించేవారికి సంతోషాన్ని కల్గించగలవు.

పశ్చిమ బెంగాల్‌లో సిద్ధార్థ శంకరరే తొలగింపబడతాడేమోనని, అది అభిలషణీయంకాదని పెక్కుమంది అభిప్రాయపడడం జరిగింది. అది కేవలం రే మీద వ్యక్తిగతంగావున్న అభిమానంతో ఏర్పడిన అభిప్రాయంకాదు; పశ్చిమబెంగాల్ రాజకీయంగా కల్లోలితమై, అరాచకమై, కమ్యూనిస్టుల హస్తగతమై పోయిందా అన్న భయాందోళనకర పరిస్థితుల్లో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు విజయం చేకూర్చి, అన్నివిధాల శాంతి సుస్థిరతలు సమకూర్చినవ్యక్తి సిద్ధార్థ శంకరరే. ఆయన హయాంలో వున్నంత ప్రశాంతంగా పశ్చిమబెంగాల్ ఏనాడూ లేదు. డాక్టర్ బి.సి. రాయ్ పాలనలోనూ యింత సుస్థిరత లేదు. అటువంటి సిద్ధార్థ శంకరరేను, కాంగ్రెస్‌లోని వర్గ రాజకీయాల స్వల్పకారణంగా, నిష్క్రమింపజేస్తే పశ్చిమబెంగాల్ తిరుగా ఎటువంటి పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందో, దాని ప్రభావం యావత్తు దేశంమీద ఏ విధంగా వుంటుందో అనే భయసందేహాలతోనే ముఖ్యమంత్రిగా సిద్ధార్థ శంకరరే కొనసాగాలని ప్రజలు కోరుకున్నారు. ఈ విషయంలో ప్రధాని ఇందిరాగాంధీ, కాంగ్రెస్ అధిష్టానవర్గం ఎంతో వివేకంతో, దూరదృష్టితో వ్యవహరించారనే చెప్పాలి. పశ్చిమ బెంగాల్‌లో మంత్రివర్గ సమైక్యతకు కొత్తగా ప్రవేశపెట్టిన సామరస్యసూత్రం విజయవంతంగా పనిచేయగలదనే ఆశిస్తాము.

తొమ్మిదినెలల రాష్ట్రపతిపాలన అనంతరం గుజరాత్‌లో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడింది. ఈ రాష్ట్రం విషయంలో కూడా కాంగ్రెస్ అధిష్టానవర్గం ఎంతో రాజకీయ విజ్ఞతను ప్రదర్శించింది. అన్ని ప్రతిపక్షపార్టీల మంత్రివర్గం కూలిపోయిన తర్వాత, తన మంత్రివర్గనిర్మాణానికి కాంగ్రెస్ ఏ మాత్రం తొందరపడి వుండినా, అది అస్థిరంగా దినదినగండంగా పనిచేయవలసివచ్చేది, ఆపరిస్థితి ప్రతిపక్షాలకు తిరుగా బలం పుంజుకోవడానికి అవకాశం కల్గించివుండేది. తొమ్మిదినెలలు ఓపిక పట్టగలిగినందువల్ల శాసనసభలో మైనారిటీగా వున్న కాంగ్రెస్ మెజారిటీ పార్టీ కావడమేగాక, కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవమైన సమైక్యంగా నిలవడానికికూడా అవకాశం కలిగింది.

ఒరిస్సాలో యింత త్వరలో మంత్రివర్గం ఏర్పడగలదని వూహించలేదు. పదవీ పరిత్యాగంచేసిన నందిని సత్పథికూడా సక్రమంగానే ప్రవర్తించింది. పోటీలు గీటీలు లేకుండా నాయకుడు ఎన్నికైనాడు; మంత్రివర్గాన్ని ఏర్పాటుచేశాడు. నందిని సత్పథిని బలవంతంగానిష్క్రమింపచేసిన లోటు, సత్వరం ప్రజాప్రభుత్వం పునరుద్ధరింపబడడంతో తీరింది.

గుజరాత్‌లోగానీ, ఒరిస్సాలోగాని ఎన్నికైన నాయకులు విషమ సమయంలో ప్రధాని వెనుక విశ్వాసపాత్రంగా నిలబడిన వ్యక్తులు. గుజరాత్ ముఖ్యమంత్రి సోలంకి వ్యవసాయకూలి కుటుంబంలో జన్మించి, సేవ నిరతితో వున్నత స్థితికి వచ్చినవారైతే; ఒరిస్సా ముఖ్యమంత్రి వినాయక్ ఆచార్య పాఠశాల వుపాధ్యాయ వృత్తి అనంతరం రాజకీయాలలో నగ్గుతేరిన వ్యక్తి. అంటే యిరువురు సామాన్య ప్రజలనుండి వచ్చినవారే. వారి నాయకత్వం సామాన్య ప్రజల సంక్షేమానికి అత్యంతంగా దోహదకారి కాగల అవకాశంవుంది. వారి నాయకత్వంలో ఆ రెండు రాష్ట్రాలు, ముఖ్యంగా గుజరాత్, రాజకీయ సుస్థిరతను పొంది, ఇరవైసూత్రాల ఆర్థికప్రణాళిక అమలులో ముందడుగువేసిన ఇతర రాష్ట్రాలతో అడుగు కలపగలవని ఆశిస్తాము. — —

## జనవాణి

### ఇళ్ళకు కరెంటు వేసుకోవడమే పాపమా?

ఇటీవల విద్యుత్‌శాఖవారు గృహయజమానులకొక హెచ్చరిక చేశారు. తమ గృహాలకు మొట్టమొదట విద్యుత్ సరఫరా తీసుకొన్నప్పుడు ఎంత కరెంటుకైతే అనుమతించబడిందో దాన్ని మించినట్లయితే, ఆ అదనపు లోడ్‌ను డిసెంబరు ఆఖరులోగా అధికారులకు తెలియజేసి అనుమతి పొందాలట; ఇంటికి వైరింగ్ వేసుకొన్న తర్వాత మళ్ళీ కొత్తగా లైట్లు, ప్లగ్గులు, సీలింగ్‌ఫ్యాన్లు వగైరాలు వేసుకొనివుంటే తెలియజెయ్యాలని అందులో ప్రకటించారు. ఇకమీదట వేసుకోబోయే లైట్లు, ఫ్యాన్లు వగైరాలనుకూడా ముందుగానే తెలియజెయ్యాలట. అట్లా ఈనెలాఖరులోగా తెలియచేయకుంటే, అధికారులు ఇళ్ళను తనిఖీచేసి, అదనపులోడ్ వాడుకొంటుంటే వారిపై కఠినచర్య తీసుకొంటారట. అంటే వందలో వేలో అపరాధంక్రింద వసూలు చేస్తారన్నమాట!

ఇటువంటి పద్ధతి ఎక్కడైనా, ఏ రాష్ట్రంలోనైనా వుందా? ఇళ్ళ కనెక్షన్లవారు దొంగతనంగా కరెంటు వాడుకోవడంలేదు. విద్యుత్‌శాఖవారు అమర్చిన మీటరు వుందికదా? ఎన్నిలైట్లు, ఎన్ని ఫ్యాన్లు పెట్టుకున్నా, మొత్తం ఎంతకరెంటు ఖర్చవుతుందో ఆ మీటర్ చూపుతుంది కదా? దాన్నిప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారు కదా? మరి ఈ కొత్త నిబంధన ఎందుకు-గృహయజమానులను వేధించడానికి కాకపోతే?

ఇప్పటికే విద్యుత్ శాఖయొక్క కఠిన నిబంధనలతో రైతులు ఎంతోబాధపడుతున్నారు. చాలామంది రైతులు తమ పంపుసెట్ల కనెక్షన్లు తీసివేసుకొంటున్నారుకూడా! వ్యవసాయ విషయంలో చేస్తున్న దాంట్లో ఇళ్ళలో కూడా దీపాలు పెట్టుకోనివ్వకుండా చేస్తున్న దిగాలు! ఇక ఇళ్ళకు కరెంటు వేసుకోవడమే పాపమనిపిస్తుంది! అర్జంటుగా ఈ కొత్తనిబంధనను ఉపసంహరించకపోతే గృహయజమానులకు తీరని అన్యాయం చేసినట్లవుతుంది.

— జి. ఎస్. రాజశేఖరం
తోటపల్లిగూడూరు

★

### తక్కావి రుణాలకు నోచుకోని మల్లాం!

మల్లాం ఫిర్కాకు చెందిన సోమసముద్రం, కొగిలి, పెద్దిరెడ్డిపల్లె, రంగనాథపురం వగైరా గ్రామాలు మొన్నటి వరదలకు తీవ్రంగా నష్టపోయాయి. పేదలు, రైతులకు సంభవించిన నష్టాలను, ఇసుక మేట వేసిన పొలాలను అధికారులు పరిశీలించి వెళ్ళారు. అన్ని ప్రాంతాలకు జరుగుతున్నట్టే. మల్లాం ఫిర్కాకు కూడా సహాయం జరుగగలదని ఆశించాము.

కానీ ఎందుచేతనో ప్రభుత్వం ఈ ఫిర్కాను చిన్నచూపుచూచింది. సూళ్లూరు

—కొరవ 7 వ పేజీలో

నవ్యతకు, నాణ్యతకు మరోపేరు

# శ్రీ నవీన్ వస్త్రాలయ

ఫోన్: 838


ట్రంకురోడ్డు — నెల్లూరు

మా అభిమానులకు కాతాదారులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు

సరికొత్త డిజైన్లలో మగువలకు ముచ్చటైన కంచీవరం, బెంగుళూరు, బెనారస్ పట్టుచీరలు. ఆపడియా, రాజస్థాన్ ప్రింటుచీరలు యింకా యువకులను ఉత్తేజపరచే డిజైన్లలో షర్టింగ్సు, ప్యాంటింగ్సు ఎన్నోరకాలు తెచ్చియున్నాము.

ఒకసారి విచ్చేయండి – కొనుగోలుచేయండి.

శ్రీ నవీన్ వస్త్రాలయ-ట్రంకురోడ్డు, నెల్లూరు.



# సంజయగాంధీది సమ్మోహనాస్త్రమే!

## నాయుడుపేట- కాదు, జిల్లాయే బ్రహ్మరథం పట్టింది!

క్రిస్మస్ పండుగరోజున అన్నిరోడ్లూ నాయుడుపేటకే దారితీశాయి. బస్సుల నిండుగా జనం; లారీలు కిటకిటలాడుతూ జనం; కార్లు పిటపిటలాడుతూ జనం. ఇది దూరాలనుంచి వచ్చిన జనప్రవాహ వాహనాలైతే, చుట్టుప్రక్కల గ్రామాలనుంచి పుట్ట పగిలినట్లు బయల్దేరిన, కాలినడకన జనం! స్వర్ణముఖీ నదీతీరం ఇసుక వేస్తే రాలదా అనిపించేట్లు ఉండింది.

25 తేది ఉదయం 8-25కు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కుమారుడు, యువజన కాంగ్రెసునాయకుడు శ్రీ సంజయ్ గాంధీ నాయుడుపేటకు చేరుకొంటాడని అధికార వర్తమానం. ఆ వేళకు జనం నాయుడుపేట చేరాలంటే ఎప్పుడు బయల్దేరి వుండాల్సి, ఎంతదలిలో ప్రయాణమై వుండాల్సి ఊహించుకోండి! నెల్లూరులో తెల్లవారి 3 గంటలకు జయజయ ధ్వానాల కోలాహలంతో లారీలు బయల్దేరాయి. అంతకు మునుపే కావలి, వాకాడు, వగైరా ప్రాంతాలనుంచి ప్రయాణాలారంభమయ్యాయి. గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి తదితర ప్రాంతాలనుంచి జనం తండోపతండాలుగా తరలివచ్చారు. మేము లెక్కపెట్టలేదుగానీ, మొత్తం 32 బస్సులు, వందలారీలు, వందలాదికార్లు– అన్నారు.

నాయుడుపేట కలియుగ వైకుంఠంగా రూపొందించబడిందని గతవారం వ్రాశాము. అందుకొక పాఠకుడు వ్యాఖ్యానించాడు కదా– 'అయ్యా! తుఫాను కష్టనష్టాలు చూడ్డానికి వస్తున్న సంజయ్‌కి కలియుగ వైకుంఠం చూపడమేమిటి?' –అన్నాడు. ఏమిటి–అని మీరు మమ్మల్ని ప్రశ్నిస్తే ఎట్లా? తుఫాను గిఫాను అటుంచండి; కష్టనష్టాలమాట ఆవతల పెట్టండి. సంజయ్ వచ్చాడు; ప్రధాన మంత్రి కుమారుడు వచ్చాడు; దేశాన్ని, యువజనాన్ని చైతన్యవంతం చేస్తున్న నాయకుడొచ్చాడు; ముసలి ముతకకూ, పాత పందికొక్కులకు సింహస్వప్నంగావున్న యువ డొచ్చాడు; భారత రాజకీయాకాశంలో రాకెట్‌వలె దూసుకపోతున్న యువనాయకుడొచ్చాడు. ఎట్లా వచ్చాడనుకొన్నారు? ఇటు ఎడమల ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య పరివేష్టితుడై వచ్చాడు; అధికారానధికార ప్రముఖుల 'గుండియల్ దిగ్గునగ' వచ్చాడు; జయజయధ్వానాలు మిన్ను ముట్టంగవచ్చాడు; జనుల హర్షాతిశయాలు చెలరేగంగ వచ్చాడు. ఆయనకు తగిన విధంగా స్వాగతమివ్వడానికి నాయుడుపేట ముస్తాబయింది. అంతే-సంగతి సందర్భం!

ఒక్క నాయుడుపేటేనా? అటు దావలి గ్రామం అవతల జిల్లా పొలిమేర్లనుంచి, ఇటు తుమ్మూరుదాకా పండుగ జరుపుకొన్నట్లుండింది. దారిపొడవునా తోరణాలే; రంగురంగుల అలంకరణలే; రకరకాల స్వాగతఫలకాలే! పాతిక (20+5) సూత్రాలను వివరించే ఇరవై ఐదు బ్రహ్మాండమైన అర్చీలతో నాయుడుపేట ఒక రాజనగరు మాదిరి తయారైంది; పెళ్ళికళతో మురిపించింది!

ఆ క్రెడిట్ అంతా జిల్లానాయకులు ఆనం సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి గార్లదే! ఇటువంటి ఉత్సవాలు, వేడుకలు అలవోకగా జరిపించడం, ఏర్పాట్లు గిర్పాట్లు పకడ్బందీగా చేయించడం వాళ్ళకువారికి వెన్నతోబెట్టిన విద్యేననుకోండి. దానికి తోడు, స్వల్పవ్యవధిలో జిల్లా నలుమూలల నుంచీ జనాన్ని కదిలించి, 'నాయుడుపేట చలో' అనిపించేట్లు చేయడంలో వారు కార్యశూరులని నిరూపించుకున్నారు. పైగా ఇందులో జిల్లాలోని నాయకులందర్నీ కలుపుకొనిరావడం, జనానికిసంబంధించిన సభగా తీర్చిదిద్దడం మరీవిశేషం.

8-25 గంటలకు నాయుడుపేటకు చేరాడనుకున్న సంజయ్ గాంధీ 9-05కు వచ్చాడు. కాళహస్తికో ఏదో తుఫాను బాధిత ప్రాంతాన్ని చూడ్డానికి వెళ్ళి రావడంలో ఆలస్యం జరిగిందట. జనార్దన రెడ్డి, గునుపాటి రామచంద్రారెడ్డి తదితరులు రేణిగుంటకువెళ్ళి సంజయ్‌కు స్వాగతమిచ్చారు. సంజయ్ వెంట ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు, రాష్ట్రమంత్రులు శ్రీ జె. బొక్కారావు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ కె. రాజమల్లు, స్పీకర్ శ్రీ రేబాల దశరథరామరెడ్డి, చీఫ్‌విప్ శ్రీ పొంచజన్యం, ఎం. పి. శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి నెల్లూరు నుంచి నాయుడుపేట చేరుకొన్నారు.

సంజయ్‌గాంధీ [illegible] కార్లో తిరుపతి నుంచి బయల్దేరాడు. నాయుడుపేట పొలిమేర నుంచి సభాస్థలికి చేరుకోడానికి 8½ నిముషం పట్టిందంటే, ఇక ఊహించుకోండి ఆ జన సమ్మర్దం, ఆ కోలాహలం! అప్పటికి పోలీసు, పోలీసు మాదిరిగా,

–కొరవ 11వ పేజీలో





ఎడమవైపు చిత్రం: నాయుడుపేటలో సంజయ్‌గాంధీతోటి వేదిక వద్దకు పోతున్న-కలెక్టరు అర్జునరావు, ముఖ్యమంత్రి వెంగళరావు, ఎం. పి.-జనార్దనరెడ్డి, సంజయ్, కేంద్రమంత్రి కొత్త రఘురామయ్య.
కుడివైపు చిత్రం: స్పీకరు రేబాల దశరథరామరెడ్డిని జనార్దనరెడ్డి సంజయ్‌కు పరిచయం చేస్తున్నాడు ఎడమవైపు రాజ్యసభసభ్యుడు కె. ఎల్. ఎన్. ప్రసాద్, కుడివైపు చివర మంత్రి ఆనం వెంకటరెడ్డి.

# పవర్ కెపాసిటర్లను ప్రభుత్వమే బిగించాలి!

### జిల్లావార్తలు

జిల్లా అగ్రికల్చరిస్ట్స్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి సూపరింటెండింగ్ ఇంజనీరు గారిని కలుసుకొని ఒక నివేదిక సమర్పించారు—

డిసెంబరు 31 తేదిలోగా కెపాసిటర్లు బిగించవలసిందిగా నోటీసులు జారీచేశారు. కాని నెల్లూరు తాలూకాలోని గ్రామీణ ప్రాంతాల్లో పవర్ కెపాసిటర్లు బిగించుటకు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారు ఏడు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిసింది. అటువంటప్పుడు రైతు

— కొస 8వ పేజీలో




ముఖ్యమంత్రి వరదబాధితుల నిధికి రూ. 25,000 ల చెక్కును నాయుడుపేటలో సంజయ్ గాంధీద్వారా అందజేస్తున్న గునుపాటి రామచంద్రారెడ్డి.


భయం అక్కర లేదు.
ఇది చాలా సులభమైన ఆపరేషను. కొంచెం రోజుల విశ్రాంతిలో మీరు సుఖంగా లేచి తిరగవచ్చు. మీ పనులు మీరు చేసుకోవచ్చు. నెల తప్పుతానన్న భయం లేకుండా సంసారం సాగించవచ్చు. మీలో ఏవిధమైన మార్పులూ రావు—ఒక్క బిడ్డలు కల్గరంతే.

ట్యూబెక్టమీ
సంతాన నిరోధం కోసం స్త్రీలు చేయించుకునే ఈ ఆపరేషను ప్రమాదం లేనిది. పని పాటలు చేసుకుందుకు గాని, సంసార జీవితానికిగాని, దీనివల్ల ఇబ్బంది కల్గదు. నిజానికి, ఇక భారం పెరగదన్న ధైర్యం మీకు కొత్త ఉత్సాహాన్నిస్తుంది.

ఇద్దరి తరవాత ఆపండి.
ఈ రోజుల్లో మనం కోరుకున్నట్టు పిల్లల్ని పెంచుకోవాలంటే ఓపిక కావాలి. భారం అనిపించ కూడదు సంతానం. అందుకే ఇద్దరి తర్వాత ఆపి ట్యూబెక్టమీ చేయించుకోండి. కుటుంబ భారం తగ్గించుకోండి. మీ ప్రాంతంలోని కుటుంబ నియంత్రణ కేంద్రంలో ఉచితంగా సంప్రదించండి.




రేపు మీ పిల్లల హాయికోసం నేడే వెయ్యండి పునాదులు

# సంజయ్‌గాంధీ

[3వ పేజీకొరవ]

బుటి:రీపత వ్యవహరించటల్లి సరిపోయిం దనుకోండి! సంజయ్ కారు నేరుగా తుమ్మూరు వెళ్ళింది; మొన్నటి వెల్లువల్లో సర్వమూ జలగర్భంలో కలిసిపోయిన తుమ్మూరు పునర్నిర్మాణ స్కీమును సంజయ్‌కు చూపించారు. ఏముంది చూడ్డానికి? గుర్తు అయినా మిగలకుండా కొట్టుకపోయింది గదా! తుమ్మూరు గ్రామస్థుల తరపున ఒంగోలు. డి. పి. ఆర్. ఓ. శ్రీ పి. పెంచలయ్య ఒక వినతిపత్రం యిచ్చారు. ఇదేసి వేలతో ఇళ్ళు కట్టించి యివ్వాలని, నాయుడుపేటను తాలూకా కేంద్రంగా చెయ్యాలని అందులో కోరారు.


బి. వి. హైస్కూలుకు ఉత్తరపుతట్టు సభ ఏర్పాటయింది. ఆ ప్రాంతం అంతకు మునుపొక దిబ్బడివి మాదిరి వుండేది. దాన్ని నున్నగా, అద్దంవలె తయారుచేశారు. ఆ మైదానంలో ఎటుచూచినా జన సమూహమే! దాదాపు 40 అడుగుల ఎత్తున వేదిక కట్టించారు. హైస్కూలు ఆవరణలో షామియానాలు వేసి తఫాను ఫోటోలు, మ్యాపులు పెట్టించారు. మిగతా సంగతులెట్లున్నా, సంజయ్ రాకవల్ల బాగుపడింది ఆ బి. వి. హైస్కూలే! 15 వేలు ఖర్చుచేసి రంగులు గింగులు వేయించి, రిపేర్లు గిపేర్లు చేయించారట. మొదట సంజయ్ కార్యక్రమం సూళ్ళూరుపేటలో అనుకొని, అక్కడి బి. వి. హైస్కూలుకు కూడా 25 వేలదాకా ఖర్చుచేశారట!

సంజయ్ ఓపన్ కార్లో నిల్చొని, నమస్కారం చేస్తూ వచ్చాడు. అది నమస్కారం కాదు; సమ్మోహనాస్త్రమే! నెహ్రూ కుటుంబంలోనే వుందండీ ఆ దాసిస్మా! హైస్కూలు ఆవరణంలోకి రాగానే ఆయనకు జిల్లా ముఖ్యులను ఎం.పి. శ్రీ జనార్దనరెడ్డి పరిచయంచేశారు. తర్వాత కలెక్టరు శ్రీ సి. అర్జునరావు తుఫాను ఫోటోల ప్రదర్శనను చూపి వివరించారు. జిల్లా కాంగ్రెసు తరపున శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి తుఫాను బీభత్సాలను తెలుపుతూ వినతిపత్రాన్నిచ్చాడు.

తర్వాత సభ ప్రారంభమయింది. సంజయ్‌ను, ముఖ్యమంత్రి వెంగళరావు, కొత్త రఘురామయ్యగార్లను జనార్దనరెడ్డి వేదిక మీదికి తీసుకవెళ్ళాడు. జిల్లా కంతటికీ జనార్దనరెడ్డి ప్రాతినిధ్యంవహిస్తూ స్వాగతించాడు; జిల్లా బీభత్స పరిస్థితినంతట్నీ ముక్తసరిగా తెలియజేశాడు. మూడు తుఫాన్లతో జిల్లాకు అపారనష్టం వాటిల్లిందని; ఎదుట కనిపిస్తున్న స్వర్ణముఖి 'కన్నీటి కడలి' వలె పంటలను ప్రాణాలను హరించిందని; వరద నివారణకు తాత్కాలిక ఉపశమనాలు కాకుండా, శాస్త్రీయమైన పద్ధతుల్లో వాటిని అరికట్టడానికి ప్రయత్నించాలని అన్నాడు. సంజయ్ జాతిని రక్షించే యువ నాయకుడు-అని అంటూ ఆయనది బలమైన హస్తమని, దాన్ని ఆయన ముఖ్యమంత్రికి అందించి, రాష్ట్రాన్ని ఈ గడ్డు పరిస్థితినుండి రక్షించడానికి సహాయపడాలని విజ్ఞప్తిచేశాడు.

తర్వాత ముఖ్యమంత్రి క్లుప్తంగా మాట్లాడారు-సంజయ్ ఒకసారి విమానంలోంచి ఈ ప్రాంతాన్ని పరిశీలించారని, మరొకసారి స్వయంగా చూస్తే ఎక్కువ సహాయం అందగలదనే ఉద్దేశంతో ఆయన్ని ఆహ్వానించామని అన్నారు. తుఫాను సమయంలో నిర్విరామంగా కృషిచేసినందుకు జిల్లా అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. తుఫాను సహాయనిధిగా కేంద్ర ప్రభుత్వం మనజిల్లాకు మూడుకోట్ల రూపాయలిచ్చిందని తెలియచేశారు.

సంజయ్‌గాంధీ ఉపన్యాసం, దానికి 'అమీణ రైతు' గోపాలకృష్ణ తెలుగు అనువాదం — అంతా 20 నిముషాల్లో పూర్తయ్యాయి. సంజయ్ తొలుత ప్రజానీకానికి శుభాకాంక్షలందచేశాడు. తర్వాత తుఫాను బాధితుల సానుభూతి తెలియచేశాడు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలలో బాధపడేది, నష్టపోయేదీ పేదవాడు. ఇతరులు ఆదుకోవడం మానవధర్మం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం పారిశ్రామికంగానూ, వ్యావసాయికంగానూ ఎంతో ప్రగతిని సాధించింది. కానీ దానితోపాటు పేదరికం కూడా పెరుగుతూ వస్తోంది. అందుకు కారణం జనాభా పెరుగుదల. కొద్దిపాటి నేలవున్న పేదవానికి సంతానం కల్గితే, ఆ కొద్దినేలను ఆ పదిమందీ పంచుకొని మరింత దరిద్రులవుతున్నారు. దేశంలోని పేదరికాన్ని నిర్మూలించాలంటే జనాభా నరికట్టడం ఒక్కటే మార్గం. కుటుంబ నియంత్రణ అన్నది కేవలం ప్రభుత్వ కార్యక్రమమనికానీ, యువజన కాంగ్రెసువారి ప్రధాన కార్యక్రమమనికానీ భావించ కూడదు. ఇది జాతి సమస్య. జాతిని పునర్నిర్మించడానికి మనం పూనుకోవాలి. నినాదాలవల్ల, మాటలవల్ల లాభంలేదు. తక్కువ మాట్లాడటం, ఎక్కువ పనిచేయడం కావాలి-అన్నాడు సంజయ్.



నాయుడుపేట సభలో సంజయ్‌కు స్వాగతం పలుకుతున్న రాజ్యసభ సభ్యుడు ఎల్. జనార్దనరెడ్డి

చివర్న గునుపాటి రామచంద్రారెడ్డి వేదికమీదికి వచ్చి సంజయ్ ద్వారా ముఖ్యమంత్రికి 25 వేల రూపాయల చెక్ ఇచ్చాడు. అంతటితో సభ ముగిసింది. సంజయ్ అందరికీ ఒక్క దణ్ణం పెట్టి కారెక్కాడు. ఆయన బృందంతో జనార్దనరెడ్డి తిరుపతి, అక్కణ్ణుంచి గన్నవరందాకా వెళ్ళాడు.

-ఇదీ సంజయ్ రాకపోకల వివరం. దీనికి వెనుక, తెరమీద విశేషాలు మరికొన్ని వున్నాయి చెప్పుకోవలసినవి.

సంజయ్ పర్యటన కార్యభారం యావత్తూ ఆనం సంజీవరెడ్డి, జనార్దనరెడ్డిగార్లమీద ముఖ్యమంత్రి విశ్వసంతో వుంచడం ఒకముఖ్య విశేషం. ఆబాధ్యతను వారు దక్షతతో నిర్వర్తించారన్నది నిర్వాదాంశం. సాధారణంగా స్తబ్దంగా, గ్రామీణంగా వుండే నాయుడుపేటను, గజిబిజిగా వుండే ఆ ప్రాంతాన్ని చైతన్యవంతం, ఆకర్షవంతం చేయడంలో వారు కృతకృత్యులయ్యారు. వ్యవధి తక్కువైనా, తమ యంత్రాంగాన్నంతట్నీ కదిలించి, దాదాపు 40 వేలమందిని నాయుడుపేటకు తరలించగలిగారంటే అది వారి 'డైనమిజం' అనే చెప్పాలి. నాయుడుపేట కా. క. వ్యా. సం. అధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి ఎడమొలం పెడముఖంగా వుండే సినిమాహాళ్ల యజమానులు-శ్రీ వడ్లవాడ కృష్ణమూర్తి, శ్రీ వెంకటరామనరెడ్డి తదితర నాయుడుపేట ముఖ్యులందర్నీ కలుపుకొని, వారి సహకారంతో కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగల్గారు. మొత్తంమీద మేము మునుపొక సందర్భంలో వ్యాఖ్యానించినట్లు -

—కొరవ 7 వ పేజీలో


నూతనసంవత్సర శుభాకాంక్షలు

హొటల్ స్వప్న

జొన్నలగడ్డవారివీధి - నెల్లూరు

**HOTEL SWAPNA**

(AIR - CONDITIONED) Phone 888

మీరుమెచ్చిన మన వంటకాలు:

- ★ మొంగలాయ్ చికెన్
- ★ చికెన్ 65
- ★ బిరియాని
- ★ ఎగ్ పరోటా

మీరు నచ్చిన చైనీస్ వంటకాలు:

- ★ చైనీస్ 65
- ★ జింజర్ చికెన్
- ★ ఎగ్‌ఫ్రైడ్ రైస్
- ★ మటన్ ఫ్రైడ్ రైస్
- ★ చికెన్ ఫ్రైడ్ రైస్

సింహపురీయులకు మా నూతన సంవత్సర శుభాకాంక్షలు

# జనతా ఎంటర్‌ప్రైజెస్

ఫోన్: 1888

వారు నిర్వహిస్తున్న 2 స్కీములలో 20 రోజుల స్వల్పవ్యవధిలోనే 374 మంది సభ్యులుగాచేరి ప్రజోపకారిగా నిరూపించు కొంటున్న మా స్కీములలో చేరుటకు త్వరపడండి.

ట్రంకురోడ్డు [జలగం వెంగళరావు బిల్డింగ్సు రూం నెం. 12] నెల్లూరు

## 1 టెలివిజన్ స్కీము

(టెలివిజన్, రెఫ్రిజిరేటర్, టైపురైటర్, మోపెడ్ వీటిలో ఏదైనా ఒకటి)

**నెలసరి చందా రూ. 50/-లు కాలపరిమితి 50 నెలలు**

## 2 మోటారుసైకిల్ స్కీము

(మోటారుసైకిల్, స్కూటర్, టెలివిజన్ రెఫ్రిజిరేటర్ వీటిలో ఏదైనా ఒకటి

**నెలసరి చందా రూ. 100లు కాలపరిమితి 50 నెలలు**

(-) మా స్కీముల ప్రత్యేకత (-)

1. ప్రతినెల ఒక లక్కీ డ్రా చొప్పున 50 నెలలకు 50 లక్కీ డ్రాలు ప్రతిస్కీములో జరుప బడును. లక్కీ డ్రాలలో గెలుపొందినవారికి రు. 2,500/- లేక 5,000/- నగదు బహుమతిగాని లేక పైవస్తువులు అమ్మువారికి చెక్కురూపేణగాని ఇవ్వబడును.
2. మా స్కీములలోచేరిన సభ్యులకు పైవస్తువులు కొనుటకు ప్రతినెలా సుమారు 15 మందికి రూపాయి వడ్డీతో రు. 2,500/- లేక రు. 5,000/- అప్పుగా ఇవ్వబడును. వస్తువుధర ఎక్కువైనపుడు ఆ భేదమును సభ్యులే భరించవలెను. అప్పుతీసుకున్న సభ్యులుకూడ లక్కీ డ్రా బహుమతులు పొందగలరు.
3. ప్రతినెల సభ్యుల వరుసక్రమాన్ని అనుసరించి డ్రాలు నిర్వహించుటకు నెలకు 10 మంది చొప్పున ఒక డ్రా కమిటీ ఏర్పడుచుండును. ఆ డ్రా కమిటీలోని సభ్యులే డ్రాలకు న్యాయనిర్ణేతలుగా ఉందురు.
4. సభ్యులు చెల్లించు డబ్బును సభ్యులకుమాత్రమే వినియోగించుట. సభ్యత్వము మార్చుకునే అవకాశము కల్పించుట, సభ్యులు ఎన్నుకున్న కంపెనీ వస్తువులనే వారు కొనుటకు వీలుకల్గించుట మాసంస్థ ప్రత్యేకతలు.

గమనిక. మరలా టెలివిజన్, మోటార్ స్కీములను జరుపుటలేదు. కాన త్వరపడి మా ఆఫీసుకు వచ్చికాని లేక మా ఏజంట్లద్వారాకాని సభ్యులుగాచేరి ఈ సదవకాశమును ఉపయోగించుకొని మా తదుపరి [జనవరి 14 తేది పైన] జరుపబోవు ఈ క్రింది స్కీములకొరకు ఎదురుచూడండి.

**1. నెలకు రూ 15/-. 2. నెలకు రూ 30/-. సభ్యులు వారుకోరిన వస్తువులుకొనుట. మిగతావివరములు పైస్కీములవలె.**

మాసంస్థలో ఏజంట్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన యువతీ యువకులు స్వయంగా ఆఫీసుకువచ్చి సంప్రదించ కోరుతున్నాము.

---

గ్రామ్సు: ఎస్కార్ట్ సేల్

ఆఫీసు ఫోన్ నెం. 634
నివాసం ఫోన్ నెం: 1704.


నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఫోర్డు 3600 ట్రాక్టరు 47 హార్సు పవరు

మరియు

## ఎస్కార్ట్సు 3036 ట్రాక్టరు 36 హార్సు పవరు

## ఎస్కార్ట్సు 335 ట్రాక్టరు 35 హార్సు పవరు



తక్కువ డీజలు ఖర్చుతో వాటర్ కూల్డ్, ఆటోమాటిక్ డ్రాఫ్టు మరియు డెప్తు కంట్రోల్సుతో అమర్చబడినవి.

ఒక లీటరుకు 40-45 కిలోమీటర్లు నడుచుచున్న

## రాజదూత్

మోటారు సైకిళ్లు, స్కూటర్లు, జి. టి. యస్. (బాబీ) మోటారు సైకిళ్ళు, అన్నిరకములు సులభ వాయిదా పద్ధతులమీద లోన్సు ఇప్పించగలము అన్నివిధములగు స్పేర్ పార్టుసు సరఫరాచేయగలము, గుడివాడ ట్రైలర్లు (తొట్లు) గుడివాడ ధరలకే సరఫరా చేయగలము.

# మెస్సర్స్ గోల్డ్‌ఫీల్డ్స్

నెం. 6 పాత పోస్టాఫీసురోడ్డు,
నెల్లూరు - 524003.

